ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 01.12.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. 19 రోజుల పాటు జరిగే సమావేశాలలో పలు అంశాలపై చర్చించనున్నారు.

2. శీతాకాల సమావేశాలు కేవలం ఒక లాంఛనం కాదని, దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించే యజ్ఞంలో భాగమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

3. ఈరోజు నాగాలాండ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోది, హోంమంత్రి అమిత్ షా శుభాకాంక్షలు తెలిపారు.

4. దిత్వా తుపాన్ ఈ రోజు మధ్యాహ్నానికి వాయుగుండగా మారడంతో తమిళనాడులోని తిరువళూర్ జిల్లాలో భారీ వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ సూచించింది.

--------------------------

## LS RS PROCEEDINGS

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో 19 రోజుల పాటు మొత్తం 15 సమావేశాలు జరుగుతాయి. లోక్‌సభ ఉదయం 11 గంటలకు సమావేశం కాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సంతాప సూచనలు చేసి, మాజా పార్లమెంట సభ్యులు ధర్మేంద్ర, రిటైర్డ్ కల్నల్ సోనా రామ్ చౌదరి, ప్రొఫెసర్ విజయ్ కుమార్ మల్హోత్రా, రవి నాయక్ మృతికి నివాళులర్పించారు. ప్రజా జీవితానికి వారు చేసిన కృషిని స్పీకర్ గుర్తుచేసుకున్నారు. తరువాత సభ వారి జ్ఞాపకార్థం మౌనం పాటించింది. అనంతరం లోక్‌సభ ప్రశ్నోత్తరాల

సమయం ప్రారంభం కాగా, ప్రతిపక్ష సభ్యులు...  ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా  స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో సహా వివిధ అంశాలపై నినాదాలు చేశారు. విజ్ఞప్తి చేసినప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు నిరసన కొనసాగించంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

కాగా రాజ్యసభ ఉదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు, కొత్త సభ్యులు జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన గుర్వీందర్ సింగ్ ఒబెరాయ్, చౌదరి మొహమ్మద్ రంజాన్, సజ్జాద్ అహ్మద్ కిచ్లూ ప్రమాణ స్వీకారం చేశారు.

ఈరోజు రాజ్యసభకు తొలిసారి అధ్యక్షత వహించిన చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్‌ను స్వాగతిస్తూ, రాధాకృష్ణన్ సాధారణ నేపథ్యం నుండి వచ్చి ఉప రాష్ట్రపతి  పదవికి చేరుకోవడం దేశ ప్రజాస్వామ్యం నిజమైన బలాన్ని ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**Byte - Narendra Modi**

**NSD**

---------------------

## REV. PREZ-PM-NAGALAND

నాగాలాండ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోది, హోంమంత్రి అమిత్ షా  శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో గొప్ప సంస్కృతి, ప్రకృతి సౌందర్యం వర్ధిల్లుతోందని సామాజిక మాధ్యమ పోస్టులో రాష్ట్రపతి పేర్కొన్నారు. రాష్ట్రంలో గిరిజన జాతుల వైవిధ్యం, ప్రత్యేకమైన వారసత్వం గర్వకారణంగా మిగిలిపోయాయని అన్నారు. ప్రజలకు శాంతియుత, సౌభాగ్యవంతమైన, ప్రగతిశీల భవిష్యత్తు కలగాలని అంటు రాష్ట్రపతి శుభాకాంక్షలు పంపారు.

నాగ సంస్కృతి సేవ, ధైర్యం, కరుణతో నిండిపోయి దేశవ్యాప్తంగా విస్తృతంగా ఆరాధించబడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. నాగాలాండ్ ప్రజలు వివిధ రంగాలలో నిరంతరం తమను తాము ప్రత్యేకతను చాటుకుంటున్నారని, దేశ వృద్ధికి, సాంస్కృతిక గొప్పతనానికి దోహదపడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రం సౌభాగ్యం పురోగతి పథంలో ముందుకు సాగిపోవాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

**NSD**

---------------------

**NAGALAND**

నాగాలాండ్ 26వ హార్న్ బిల్ ఉత్సవం ఈరోజు కోహిమాలోని కిసామాలోని నాగా వారసత్వ గ్రామంలో ప్రారంభమవుతుంది. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవం అన్ని ప్రధాన నాగ తెగలను ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. ఈ సందర్భంగా సంప్రదాయం, జానపద కథలు, సంగీతం, హస్తకళలు, వంటకాలను ప్రదర్శిస్తారు.

**NSD**

---------------------

**Shivraj Singh Chouhan**

న్యూఢిల్లీలో ఈ రోజు 2025 సరస్ అజీవికా ఆహార ఉత్సవాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు ప్రారంభిస్తారు. ఈ ఉత్సవంలో 25 రాష్ట్రాలకు చెందిన 300 లక్ పతి దీదీలు స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలు పాల్గొంటారు. మొత్తం 62 ఫుడ్ కోర్టులతో ఈ  ఉత్సవం జరుగుతుంది.

**NSD**

---------------------

**GITA JAYANTI**

గీతా జయంతిని ఈ రోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. సుమారు 5 వేల సంవత్సరాలకు పూర్వం కురుక్షేత్ర రణరంగంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు భగవద్గీత భోదించిన రోజుకు గుర్తుగా గీతా జయంతిని జరుపుకుంటారు. గీతా జయంతి ఒక మతపరమైన రోజు మాత్రమే కాదని, శ్రీ కృష్ణుని విశ్వ జ్ఞాన ప్రభోదానికి గుర్తని, ప్రతి రోజు లక్షలాది ప్రజలకు గీతాసారం అందుతున్న రోజుగా ఈ రోజును జరుపుకుంటారు.

కాగా నిన్న ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో భగవద్గీత గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు. గీత ద్వారా ప్రపంచ మానవాళి ఎలా ప్రేరణ పొందుతున్నారో చూసి తాను స్ఫూర్తి పొందినట్లు చెప్పారు. ఇటీవల కురుక్షేత్రలో గీతా మహోత్సవంలో పాల్గొన్నట్లు చెప్పారు.

**NSD**

---------------------

**REV. CYCLONE DITWAH**

దిత్వా తుఫాను నిన్న రాత్రి తీవ్ర వాయుగుండంగా మారి నైరుతి బంగాళాఖాతం దానికి ఆనుకుని ఉన్న ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వద్ద కేంద్రీకృతమైంది. గత ఆరు గంటల్లో ఇది పది కిలోమీటర్ల వేగంతో ఉత్తరం వైపుకు కదిలి చెన్నైకి ఆగ్నేయంగా 90 కిలో మీటర్లు, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 90 కిలో మీటర్లు, కడలూరు, కారైకల్ నుండి 100 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఈరోజు మధ్యాహ్నం నాటికి ఇది క్రమంగా బలహీనపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఈరోజు తిరువళ్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------

**INDONESIA- FLOODS**

ఇండోనేషియాలో తుఫాను, వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం వలన మరణించిన వారి సంఖ్య 442 కు చేరుకుంది. ఉత్తర సుమత్రా, పశ్చిమ సుమత్రా, ఆషే ప్రావిన్సులలో మరో 402 మంది తప్పిపోయారని, అత్యంత వరద పీడిత ప్రాంతాలకు చేరుకోవడానికి రెస్క్యూ బృందాలు ఇబ్బంది పడుతున్నాయని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. సుమత్రా ద్వీపంలో విధ్వంసం కేంద్రీకృతమై ఉందని ఇక్కడ వేలాది మంది నివాసితులు రోజుల తరబడి చిక్కుకుపోయారని సంబంధిత వర్గాలు తెలిపాయి. దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఈరోజు వరద బాధిత ప్రజలను కలుసుకున్నారు.

సెన్యార్ అనే తుపాన్ గత వారం ఇండోనేషియాను తాకి విధ్వసం సృష్టించింది. ఇళ్ళు కొట్టుకుపోయాయి, వేలాది భవనాలు మునిగిపోయాయి. కుండపోత వర్షాలు, తుఫానులు థాయిలాండ్, మలేషియా, ఫిలిప్పీన్స్, శ్రీలంకలోని కొన్ని ప్రాంతాలను నాశనం చేశాయి. లక్షలాది మందిని నిరాశ్రయులను చేసింది. కాగా ఆసియాలో తుపాన్ ల కారణంగా ఈ నెలలో 900 మందికి పైగా మరణించారు.

**NSD**

---------------------

**IMD-WEATHER**

మణిపూర్, ఒడిశాలో ఈరోజు దట్టమైన పొగమంచు అలుముకుని ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న మూడు రోజులు హిమాచల్ ప్రదేశ్‌లో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. పంజాబ్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడాలో రానున్న రెండు రోజుల్లో చలిగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది. కర్ణాటకలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది.

**NSD**

---------------------

**TN-BUS ACCIDENT**

తమిళనాడు లోని శివగంగ జిల్లా కుమ్మన్ గుడి వద్ద రెండు తమిళనాడు ప్రభుత్వ బస్సులు ఎదురెదురుగా ఢీ కొనడంతో 11 మంది మరణించారు ... 54 మంది గాయపడ్డారు. తిరుపత్తూరు దగ్గరలో 5 కిలోమీటర్ల దూరంలో పిల్లయార్ పట్టి వద్ద నిన్న ఈ ప్రమాదం జరిగింది. ప్రజలు, తోటి ప్రయాణికులు బాధితులను బస్సుల నుండి బయటకు తీయడానికి సహాయ పడ్డారు. ఒక బస్సు తిరుప్పూరు నుండి కారైకుడి వెళుతుండగా .. మరొక బస్సు కారైకుడి నుండి దిండిగల్ జిల్లాకు వెళుతోంది.

ప్రమాదం పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

**NSD**

---------------------

**PM EX-GRATIA TAMIL NADU**

తమిళనాడులోని శివగంగలో జరిగిన బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మరణించిన ప్రతి ఒక్కరి బంధువులకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియాను ప్రకటించారు. గాయపడిన వారికి 50 వేల రూపాయలు ప్రకటించారు.

**NSD**

--------------------

**UKRAINE-US TALKS**

ఉక్రెయిన్‌తో శాంతి చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయని, అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి మరింత కృషి అవసరమని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశాల కోసం అమెరికా రాయబారి మాస్కోకు వెళ్లడానికి ముందుగా, ఫ్లోరిడాలో మెరికా, ఉక్రెయిన్ అధికారులు నిన్న దాదాపు నాలుగు గంటల పాటు ఈ చర్చలు జరిపారు.

**NSD**

--------------------

**NEELAM::DIVYA DPP 01.12.2025**

**LS RS PROCEEDINGS**

The winter session of Parliament has begun today. The Session will provide a total of 15 sittings spread over a period of 19 days. When the Lok Sabha assembled at 11 AM, Lok Sabha Speaker Om Birla made obituary references and paid tribute to the passing away of Dharmendra, Col. (Retd.) Sona Ram Choudhary, Prof. Vijay Kumar Malhotra and Ravi Naik. The Speaker recalled their contributions to public life before the House observed a moment of silence in their memory. When the Lok Sabha took up Question Hour the opposition members started sloganeering on various issues including Special Intensive Revision of electoral rolls. Lok Sabha Speaker Om Birla expressed displeasure over the behaviour of the protesting members saying that disrupting the proceedings of the House is not appropriate. Despite the appeal, the opposition members continued

with their protest following which, the Speaker adjourned the House till 12:00 noon.

When the Rajya Sabha met at 11:00 AM, Gurwinder Singh Oberoi, Chowdhry Mohammad Ramzan and Sajjad Ahmed Kichloo of Jammu and Kashmir National Conference took oath as Member of Parliament in the upper House.

Welcoming Chairman C P Radhakrishnan who presided Rajya Sabha for the first time today, Prime Minister Narendra Modi said that Mr Radhakrishnan's rise from an ordinary background to the Vice Presidency reflects the true strength of the country's democracy. He said, it is a proud moment for Members to welcome him. Mr Modi said, under his guidance, the House will discuss and take important decisions to pave the way forward.

Deputy Chairman Harivansh also welcomed Mr Radhakrishnan.

**<><>PARLIAMENT TEAM/1158**

In Nagaland, the 26th Hornbill Festival will kick off today at the Naga Heritage Village of Kisama in Kohima, the ten-day festival will bring together all major Naga tribes under one roof, celebrating tradition, folklore, music, craft and cuisine.

Nagaland is celebrating its 63rd Statehood Day today, marking the day it became the 16th state of India in 1963. President Droupadi Murmu and Prime Minister Narendra Modi wished the people of Nagaland on their statehood day.

**<><><>**

**NEELAM** **DP-I**

**01.12.2025**

**PM EX-GRATIA TAMIL NADU**

Prime Minister Narendra Modi has expressed grief at the loss of lives due to a mishap in Sivaganga, Tamil Nadu. He hoped for the speedy recovery of those injured. The Prime Minister also announced an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund to the next of kin of each deceased. The injured would be given 50 thousand rupees.

**<><>BHANU/1010**

**NEELAM DP-1 01.12.2025జ**

**HM-NAGALAND**

Union Home Minister Amit Shah extended his wishes to the people of Nagaland on their Statehood Day. In a social media post, Mr Shah said that the state's vibrant traditions and the resilient spirit of its people strengthen the nation's cultural fabric. He also wished for peace, progress and prosperity in Nagaland.

**<><>AMAN/SAUMYA/ANKIT/1046**

**NEELAM DP-1 01.12.2025**

**REV. PREZ-PM-NAGALAND**

President Droupadi Murmu and **Prime Minister Narendra Modi** today wished the people of Nagaland on their statehood day. In a social media post, The President said that the state is blessed with a rich culture and boundless natural beauty. She added that its tribal diversity and unique heritage remain a source of pride. The President sent her best wishes to the people of the state for a peaceful, prosperous and progressive future.

**Prime Minister Modi highlighted the glorious Naga culture, describing it as one rooted in service, courage and compassion and widely admired across the country. He noted that the people of Nagaland have consistently distinguished themselves in various domains, contributing to India's growth and cultural richness. The Prime Minister wished the state keep moving ahead with prosperity and progress in the years ahead.**

**<><>AMAN/0952**

**SHUKLA MP-1 01.12.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast dense fog conditions during early hours in Manipur and Odisha today. Similar weather conditions are likely to prevail over Himachal Pradesh for the next three days. The Met Department has issued cold wave conditions in Punjab, Madhya Maharashtra and Marathwada during the next two days. IMD also predicted heavy rainfall at isolated places over Andhra Pradesh, Tamil

Nadu, Puducherry, Karaikal and Telangana. The weather agency said that thunderstorms accompanied by lightning and gusty winds are expected in Karnataka today.

Meanwhile, the air quality in Delhi-NCR has shifted from very poor to poor quality. According to the Central Pollution Control Board, the average Air Quality Index of the region was recorded at **299** as of 7 AM today.

**<><>AMAN/0739**

**SHUKLA :: JAIRAJ MP-I**
**01.12.2025**

**REV. CYCLONE DITWAH**

Severe cyclonic storm Ditwah weakened into a deep depression last night and lies over Southwest Bay of Bengal and adjoining north Tamilnadu and Puducherry coasts. It has moved northwards with the speed of ten kmph during the past six hours and is located at 90 km southeast of Chennai, 90 km southeast of Puducherry and more than 100 kms away from Cuddalore and Karaikal. The minimum distance of the centre of the deep depression will be about 30 km parallel to North Tamilnadu and Puducherry. It is likely to weaken gradually further into a depression by afternoon today. Heavy rain is likely to occur at isolated places over Tiruvallur district today.

**JOY/CHENNAI /MAIL/0732**

**NEELAM DP-II 01.12.2025**

**INDONESIA- FLOODS**

In Indonesia, the death toll from devastating floods and landslides triggered by cyclonic rains has reached to 442. National Disaster Management Agency yesterday said another 402 people remain missing across the provinces of North Sumatra, West Sumatra, and Aceh, with rescue teams struggling to reach the hardest-hit areas. Much of the destruction is concentrated on Sumatra Island, where thousands of residents have been cut off for days. Two cities- Central Tapanuli and Sibolga remain completely unreachable. President Prabowo Subianto today visited flood-affected residents, as they grapple with the aftermath of the devastating floods.

An exceptionally rare tropical storm, named Cyclone Senyar, hit Indonesia last week causing catastrophic landslides and flooding, with homes swept away and thousands of buildings submerged. Torrential rain and storms have devastated parts of Thailand, Malaysia, the Philippines and Sri Lanka, affecting millions of people and leaving more than 900 dead across Asia this month. <><>

**SANYUKTA/ANI/1136 hrs**

**SHUKLA MP-II 01.12.2025**

**UKRAINE-US TALKS**

US Secretary of State Marco Rubio said peace talks with Ukraine were constructive, but more work is needed to reach a deal to end the Russia-Ukraine war.

U.S. and Ukrainian officials held roughly four hours of talks yesterday in an effort to outline a possible endgame to the conflict, just days ahead of a planned visit by a U.S. envoy to Moscow for meetings with Russian President Vladimir Putin.

The discussions were held in Florida and were led by Rustem Umerov, Ukraine's chief negotiator. US President Donald Trump's envoy Steve Witkoff and Trump's son-in-law Jared Kushner were also present.

The talks come after a leaked 28-point US peace plan surprised Ukraine and its European allies because it seemed to favour Russia.

Rubio said the goal is not only to stop the fighting but to ensure Ukraine's long-term security and prosperity. Umerov responded to Rubio said the US is listening and working beside Ukraine, but he offered no hints about what progress was made during the talks.

**MAYUR/NET/0645**

Union Minister for Rural Development, Shivraj Singh Chouhan will inaugurate the Saras Aajeevika Food Festival 2025 in New Delhi today. The Ministry of Rural Development informed that around 300 Lakhpati Didis and women from Self-Help Groups from 25 states across the country will participate in the festival. The festival will remain open to visitors from 11:30 a.m. to 9:30 p.m. and will continue till 9$^{th}$ of this month.